www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 10 జూన్ 2025
5
పశ్చిమ గోదావరి

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

కాళ్ల: పెదఅమిరం గ్రామస్తులకు మైక్రో ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటుతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కలుగుతుందని డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. పెదఅమిరంలో రూ.15 లక్షలతో నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు సోమవారం ప్రారంభించారు. రూ.7 లక్షల పంచాయతీ నిధులు రూ.8 లక్షలు రఘురామకృష్ణరాజు విరాళంతో మైక్రో ఫిల్టర్ బెడ్స్ నిర్మించారు. యూత్ క్లబ్ రోడ్ షిరిడి సాయి స్వర్ణ మందిరం దగ్గరలో ఎన్టిఆర్ కాలనీ కావనం రూ.70 లక్షలతో నిర్మించే భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. రూ.పంచాయతీ నిధులు రూ.30 లక్షలు, ఎంఎల్ఎ విరాళం రూ.40 లక్షలతో ఎన్టిఆర్ కాలనీ భవనం నిర్మించనున్నారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి, కెనరా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.సత్యనారాయణరాజు, పెదఅమిరం సర్పంచి దొక్కు సోమేశ్వరరావు, ఎంపిపి పెన్మెత్స శిరీష విశ్వనాథరాజు పాల్గొన్నారు.

పంచాయతీలకు.. మళ్లీ మొండిచెయ్యి..!

వైసిపి బాటలోనే కూటమి ప్రభుత్వం
15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయకుండా ఇబ్బందులు
కేంద్రం నుంచి నిధులు విడుదలైనా రాష్ట్రం ఇవ్వని దుస్థితి
ఏలూరు జిల్లాలో 531, పశ్చిమలో 409 పంచాయతీలు ఇబ్బందుల్లోనే
రెండు జిల్లాలకు దాదాపు రూ.140 కోట్లు వరకూ పెండింగ్
గ్రామస్వరాజ్యం అంటే ఇదేనా అంటూ తీవ్ర విమర్శలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నాయకులు ఉపన్యాసాలు ఇస్తారు. వైసిపి ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులు మళ్లించి పంచాయతీలను నిర్వీర్యం చేసిందని గతంలో కూటమి నేతలు విమర్శలు గుప్పించారు. ఇప్పుడు వైసిపి బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏలూరు జిల్లాలో 531, పశ్చిమగోదావరి జిల్లాలో 409 పంచాయతీలు ఉన్నాయి. గత ప్రభుత్వం పంచాయతీలకు ఇవ్వాల్సిన ఆర్థిక సంఘం నిధులను సకాలంలో ఇవ్వకపోవడం, నిధులను విద్యుత్ బిల్లులకు మళ్లించడం వంటివి చేసింది. దీంతో నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది. తాగునీటి ట్యాంకుల్లో ఇసుక మార్చలేని స్థితికి పంచాయతీలు చేరాయి. దీంతో వైసిపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. తాము అధికారంలోకి వస్తే పంచాయతీలకు సకాలంలో నిధులు విడుదల చేసి అభివృద్ధి బాట పట్టిస్తామని గడిచిన ఎన్నికల్లో కూటమి నేతలు తెగ ఉపన్యాసాలు ఇచ్చారు. గ్రామాల్లో జనాభా ప్రాతిపదికన కేంద్రం నుంచి ప్రతియేటా ఆర్థిక సంఘం నిధులు విడుదలవుతాయి. ఈ సొమ్ములు ఒకోసారి ఏడాదికి నాలుగు విడతలుగా, లేక రెండు విడతలుగా విడుదల చేయడం జరుగుతోంది. ఆర్థిక సంఘం నిధులు ముందుగా రాష్ట్ర ప్రభుత్వానికి చేరతాయి. అక్కడి నుంచి పంచాయతీ ఖాతాల్లోకి జమవుతాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 2024-25 ఆర్థిక సంఘం నిధులను తొలివిడతగా 2024 నవంబర్లో విడుదల చేసింది. ఏలూరు జిల్లాలో 531 పంచాయతీలకు రూ.113 కోట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో రూ.24.41 కోట్లు వరకూ విడుదలయ్యాయి. దీంతో పంచాయతీ సర్పంచులు, అధికారులు ఎంతగానో సంతోషించారు. 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులను సైతం కేంద్రం చాలా రోజుల క్రితమే విడుదల చేసినట్లు పంచాయతీ సర్పంచులు, అధికారులు చెబుతున్నారు. ఆ నిధులను పంచాయతీలకు జమ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తనవద్దే ఉంచేసుకుంది. దీంతో గ్రామాల్లో పనులు నిధుల కొరత ఏర్పడింది. ఇప్పటికే అప్పులు తెచ్చి పంచాయతీల్లో పనులు చేయించిన సర్పంచులు ఇక సొమ్ములు వెచ్చించలేని దుస్థితి నెలకొంది. దీంతో ఆర్థిక సంఘం నిధుల కోసం పంచాయతీల పాలకులు కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి పవన్కల్యాణ్ పంచాయతీరాజ్శాఖ నిర్వహిస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి పవన్కల్యాణ్ నిత్యం మాట్లాడుతుంటారు. గ్రామాల అభివృద్ధే నిజమైన అభివృద్ధి అంటూ నాయకులు చెబుతారు. మరి ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయకపోతే గ్రామాలు ఏవిధంగా అభివృద్ధి చెందుతాయో పాలకులు చెప్పాల్సి ఉంది.

నిధులు లేక.. పనులు ముందుకు సాగక

ఆర్థిక సంఘం నిధులు రాకపోవడంతో గ్రామాల్లో పనులు ముందుకు సాగడం లేదు. ఆర్థిక సంఘం నిధులను బ్లైడ్ ఇన్స్టాల్మెంట్, బేసిక్ ఇన్స్టాల్మెంట్ అంటూ రెండు పద్ధతుల్లో జమ చేస్తారు. గ్రామంలోని జనాభా ప్రాతిపదికన ఈ నిధులు వస్తుంటాయి. పంచాయతీల్లో కొన్ని నిర్దేశిత పనులకు 50 శాతం నిధులను, మిగిలిన నిధులు ఇతర పనులకు వినియోగిస్తుంటారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి ట్యాంకుల్లోని ఫిల్టర్ బెడ్లలో ఇసుక మార్చేందుకి ఇలా అనేక పనులకు నిధులు ఖర్చు పెడుతుంటారు. గత ప్రభుత్వంలో నిధులు రాక సర్పంచులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సొంత సొమ్ముతో పంచాయతీల్లో పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ పరిధిలో నిత్యం ఏదోక ఖర్చు ఉంటుంది. ఆ పనులకు ముందుగా ఖర్చు చేసి బిల్లులు పెట్టి తర్వాత నిధులు తీసుకోవాల్సి ఉంటుంది. పంచాయతీ సర్పంచులు ఖర్చు పెడుతున్నా.. బిల్లులు తీసుకునేందుకు నిధులు ఉండటం లేదు. దీంతో చాలామంది పంచాయతీ పాలకులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బిసి, ఎస్సి, ఎస్టి పంచాయతీల్లో నిధుల కొరత మరిన్ని ఇబ్బందులు సృష్టిస్తోంది. వెంటనే ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని సర్పంచులు కోరుతున్నారు.

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి
జెసి రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్రెడ్డి అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తుదారులను కలిసి సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డితో పాటు డిఆర్ఒ మొగిలి వెంకటేశ్వర్లు, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివనారాయణ రెడ్డి, డ్వామా పీడీ, కెఎస్హెచ్ అప్పారావు జిల్లా నలుమూలల ప్రజల నుంచి వచ్చిన 128 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడారు. సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబంధిత శాఖకు పంపాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారునితో మాట్లాడకుండా ఫిర్యాదును ముగించరాదన్నారు. కార్యక్రమంలో సిపిఒ కె.శ్రీనివాసరావు, డిఆర్డిఎ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిఎం సివిల్ సప్లైస్ టి.శివరామ ప్రసాద్ పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న జెసి రాహుల్ కుమార్ రెడ్డి

ఇవేం బదిలీలు..!

ముగిసిన బదిలీల గడువు
ఎంఎల్ఎ సిఫార్సు లేఖ ఇస్తేనే కోరుకున్న స్థానం
పంచాయతీ సెక్రటరీలకు సైతం ఎంఎల్ఎల లేఖలు
సీనియార్టీతోపాటు ఇతర అంశాలన్నీ బుట్టదాఖలు
ఆఖరి రోజు రాత్రికి పూర్తికాని ప్రక్రియ
పంచాయతీశాఖలో 320 మంది అధికారుల బదిలీ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉద్యోగుల బదిలీల ప్రక్రియ చూసి అంతా విస్తుపోతున్నారు. ఇవేం బదిలీలని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంఎల్ఎల సిఫార్సు లేఖ ఉంటేనే కోరుకున్న చోటకు బదిలీ ఆర్డర్ ఇవ్వడం, లేకపోతే పట్టించుకోని పరిస్థితి. పంచాయతీ కార్యదర్శుల బదిలీలకు సైతం ఎంఎల్ఎ సిఫార్సుల లేఖలు తప్పనిసరిగా ఉండటం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. మే 15న ఉద్యోగుల బదిలీల ప్రక్రియకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. జూన్ రెండో తేదీ వరకూ గడువు ఇచ్చినప్పటికీ తర్వాత తొమ్మిదో తేదీకి పొడిగించింది. రెవెన్యూ శాఖలో బదిలీల ప్రక్రియ అనుకున్న గడువుకు ముందుగా పూర్తి చేసినప్పటికీ, పంచాయతీ, జెడ్పి ము ఖ్యమైన ఇతర శాఖల్లో మాత్రం ఆఖరిరోజు తొమ్మిదో తేదీ సోమవారం రాత్రి వరకూ బదిలీల జాబితాలు విడుదల చేయని పరిస్థితి ఉంది. దీనికి ప్రధానకారణం ఎంఎల్ఎల జోక్యం ఎక్కువగా ఉండటమేనని తెలుస్తోంది. ఎంఎల్ఎల సిఫార్సుల లేఖలు సోమవారం రాత్రి వరకూ వస్తూనే ఉండటంతో అధికారులు బదిలీల ప్రక్రియను సకాలంలో ముగించలేని పరిస్థితి ఏర్పడినట్లు తెలిసింది. ఒకే స్థానానికి సంబంధించి ఇద్దరు ముగ్గురు ఉద్యోగులకు ఎంఎల్ఎలు లేఖలు ఇచ్చేశారు. దీంతో బదిలీల ప్రక్రియ గందరగోళంగా మారినట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం బదిలీల ప్రక్రియ పూర్తి చేసి ఆఖరిరోజు తొమ్మిదోతేదీన బదిలీ చేసిన స్థానంలో అధికారులు చేరాల్సి ఉంది. నిబంధనల ప్రకారం బదిలీల ప్రక్రియ అనేది సర్వీస్తోపాటు, వికలాంగులు, వితంతువులకు సంబంధించి ప్రిఫరేన్షియల్ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం బదిలీల ప్రక్రియ అందుకు విరుద్ధంగా సాగుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంఎల్ఎల సిఫార్సుల లేఖల ఆధారంగానే బదిలీల ప్రక్రియ జరిగింది. తమకు నచ్చిన అధికారులను తెచ్చుకుని ప్రజాప్రతినిధులు ఇష్టానుసారంగా వ్యవహరించారంటూ వైసిపి ప్రభుత్వంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వంలోనూ అదే పరిస్థితి కొనసాగే అవకాశాలున్నాయి. పంచాయతీ శాఖలో ఉమ్మడి పశ్చిమగోదావరికి సంబంధించి 320 మంది అధికారులు వరకూ బదిలీ అవుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో 245 మంది పంచాయతీ కార్యదర్శులు ఉన్నట్లు సమాచారం. జెడ్పిలోనూ భారీస్థాయిలో బదిలీలు జరుగుతున్నప్పటికీ సోమవారం రాత్రైనా జాబితాలు విడుదల చేయలేదు. ఇతర శాఖల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. బదిలీలపై జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడం వల్లే బదిలీల ప్రక్రియ సక్రమంగా జరగలేదనే విమర్శలు విన్పిస్తున్నాయి.

జీవితంలో ముఖ్యమైన ఘట్టం విద్య
విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన కలెక్టర్ నాగరాణి, రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ , ఎంఎల్ఎ అంజిబాబు

ప్రజాశక్తి - భీమవరం

విద్య అందరి జీవితాల్లో ముఖ్యమైన ఘట్టమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. స్థానిక అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో సోమవారం ప్రభుత్వం నిర్వహిస్తున్న షైనింగ్ స్టార్స్ ప్రతిభా పురస్కారాలను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ నేడు సమాజ అభివృద్ధిలో వెనుకబాటుతనానికి కారణం అందరూ విద్యనభ్యసించకపోవడమేనన్నారు. అందరూ విద్యావంతులైతేనే సమాజం అభివృద్ధి పథంలో ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బృహత్తర ప్రణాళికలు సిద్ధం చేసుకుని వాటిని అమలుపరుస్తూ రాష్ట్రంలో విద్య ప్రగతి పథంలో దూసుకుపోయే విధంగా కార్యాచరణలు కొనసాగించడం సంతోషదాయకమన్నారు. రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో విద్య వస్తుంది గానీ సంస్కారానికి దూరం అవుతున్నారన్నారు. సంస్కారంతో కూడిన విద్యను నేర్చినప్పుడే పరిపూర్ణ వ్యక్తిగా ఉండగలరన్నారు. ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయిస్తోందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోని విద్యార్థులను గుర్తించి షైనింగ్ స్టార్స్ పేరిట ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఒసి, బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీల్లో పదో తరగతిలో 600 మార్కుల్లో 500 మార్కులు గానీ, 83.33 శాతం, అంతకంటే ఎక్కువ శాతం సాధించిన 119 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యలో 830 కంటే ఎక్కువ మార్కులు సాధించిన 34 మంది విద్యార్థులను గుర్తించి, ఒక్కొక్కరికి ప్రశంసా పత్రం, మెడల్, రూ.20 వేల చెక్కు అందజేసి సత్కరించారు. అనంతరం 153 మంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలు మెడల్, రూ.20 వేల చెక్కు వారి చేతుల మీదుగా అందజేశారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి ఎ.నాగేశ్వరరావు, ఎపిసి పి.శ్యామ్సుందర్, డిఇఒ కార్యాలయ ఎడి సత్యనారాయణ, ఎఎస్ఆర్ సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, మాజీ ఎఎంసి ఛైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, భీమవరం డిప్యూటీ ఇఒ ఎన్.రమేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న కలెక్టర్, రాజ్యసభ సభ్యులు, ఎంఎల్ఎ

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలి

తాడేపల్లిగూడెంలో నిరసన తెలుపుతున్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలని, తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్వి.గోపాలన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఖాతిబ్ కౌసర్ భానోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ జిల్లాలో మూడు చోట్ల నిరసనలు చేపట్టాలని సిఐటియు జిల్లా కమిటీ పిలుపు ఇచ్చిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్లో 25 వేల మంది ఉద్యోగులు, 13,000 మంది వరకూ కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారని, లక్షలాది మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్లో నష్టాలు వస్తున్నాయనే సాకుతో అమ్మకం జరపాలని ఆలోచన చేస్తోందని, దీనికి కూటమి ప్రభుత్వం మద్దతు తెలపడం సిగ్గుచేటు అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమను తెలుగు వారికి లేకుండా చేయాలని కేంద్రంలో మోడీ ప్రభుత్వం పూనుకుందన్నారు. దీనికి రాష్ట్ర టిడిపి ప్రభుత్వం కూడా మద్దతు ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేసి వాటాలు వేసుకొని లబ్ధి పొందాలని ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్నాయని, దీన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా

సిఐటియు ఆధ్వర్యాన నిరసనలు

ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, సిఐటియు పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఇకనైనా కేంద్ర ప్రభుత్వం తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు జవ్వాది శ్రీను, మడకా రాజు, సత్తి కోదండ రామిరెడ్డి, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, చిటికిన రాము, నరమాల కృష్ణ, గొర్రెల సతీష్ కుమార్, దేశంశెట్టి సతీష్, కుంచంగి నానాజీ, మీసాల శ్రీను, పెనుగంటి దుర్గ, పతివాడ నాగేంద్రబాబు, సిఐటియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

నరసాపురం సబ్ కలెక్టర్ వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

నరసాపురం: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఉద్యోగులను తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సబ్కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎఓ దాసిరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ఉక్కు ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రజలు సాధించుకున్నారన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ సాధనలో అనేక మంది రైతులు, భూములు త్యాగం చేశారన్నారు. ఈ పోరాటంలో ప్రాణ త్యాగాలు కూడా జరిగాయని తెలిపారు. లాభాల్లో నడుస్తున్న ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఫ్యాక్టరీ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ నాలుగేళ్లుగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికులు పోరాటాలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు నియంతృత్వ ధోరణితో అక్రమంగా ఉద్యోగులు, కార్మికులను తొలగించడం అన్యాయం అన్నారు. తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యడ్ల చిట్టిబాబు, పున్నమి అప్పలనాయుడు, పొన్నాడ మల్లేష్, పైలా సత్తిబాబు, పొగిరి సోమేశ్వరరావు, కిలారి రాజు పాల్గొన్నారు.

భీమవరం కలెక్టరేట్ వద్ద సిఐటియు నేతల నిరసన

భీమవరం : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి విశాఖ ఉక్కు పరిశ్రమలో పనిచేస్తున్న వేలమంది కాంట్రాక్టు కార్మికులను తొలగించడం సిగ్గుచేటని కార్మిక సంఘాల నేతలు విమర్శించారు. కార్మిక వర్గంపై ఉక్కుపాదం మోపుతూ మరోపక్క ఏదో సాధించినట్లు పండుగలు నిర్వహిస్తామని చెప్పడం అత్యంత బాధాకరమన్నారు. కలెక్టరేట్ వద్ద సోమవారం సిఐటియు నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా జరిగిన సభకు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.ఆంజనేయులు అధ్యక్షత వహించగా కార్మిక సంఘాల నేతలు గొర్ల రామకృష్ణ, ధనికొండ శ్రీనివాస్, ఇంజేటి శ్రీనివాస్, ఎం.వైకుంఠరావు మాట్లాడారు. విశాఖ ఉక్కును కాపాడుతామని సంవత్సరం క్రితం ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసి పచ్చి అబద్ధాలు చెబుతున్న అధికార పార్టీ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని అన్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. చలబోయిన వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, కె.సత్యనారాయణ, గోపాలకృష్ణంరాజు, కృష్ణ, పెంకి అప్పారావు పాల్గొన్నారు.

ఇఏపిసెట్‌లో తిరుమల విజయకేతనం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇఎపిసెట్- 2025 పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. బైపిసి విభాగంలో ఎల్.స్వామి వెంకటసాయి స్టేట్ 63వ ర్యాంకు, యు.శరణ్య 253వ ర్యాంకు, ఎల్.కమలాకర్ 318వ ర్యాంకు, వి.దినేష్ సాయి 378వ ర్యాంకు, జి.శ్రీలాస్య 450వ ర్యాంకు, పి.అర్జున్ 526వ ర్యాంకు, సిహెచ్.మణి మాలిక 543వ ర్యాంకు, ఆర్.నత్యప్రవీణ్ 598వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఎంపిసి విభాగంలో కె.శివ 326వ ర్యాంకు, పిజె.హర్షవర్ధన్ 327వ ర్యాంకు, విఎల్ఎన్కె.కార్తీక్ 402వ ర్యాంకు, జిజిఎన్ఎంఎన్.వెంకట్ 502వ ర్యాంకు, ఎం.దివ్యసరోజ 523వ ర్యాంకు, బి.హరిరామ్ 615వ ర్యాంకు, జి.అశ్విన్ 655వ ర్యాంకు, బివైడి మహేశ్ 691వ ర్యాంకు సాధించారు. 500 లోపు 8 మంది, వెయ్యి లోపు 22 మంది, 2000 లోపు 63 మంది, 5000 లోపు 142 మంది, 10000 లోపు 244 మంది, 15000 లోపు 342 మంది, 20000లోపు 410 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు. ఆయా విద్యార్థులను, ఉపాధ్యాయులను సంస్థ డైరక్టర్స్ ఎన్.సాయిరాజు, పి.శ్రీనివాస వర్మ, జి.నతీష్‌బాబు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్లు

తిరుమల విద్యాసంస్థల నిలువు దోపిడీ!
సాక్ష్యాధారాలతో నిరూపించిన ఎస్ఎఫ్ఐ
పాఠ్యపుస్తకాలు, విద్యాసామగ్రి గదికి తాళం వేసిన విద్యాశాఖ అధికారులు

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం తిరుమల విద్యా సంస్థల నిలువు దోపిడీని ఎస్ఎఫ్ఐ అడ్డుకుంది. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ వంటి విద్యా సామగ్రిని అధిక ధరలకు విక్రయించడాన్ని సాక్ష్యాధారాలతో నిరూపించింది. విద్యా సంవత్సరం పున:ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ భీమవరం పట్టణ కమిటీ కొన్ని రోజుల నుంచి పట్టణంలోని కార్పొరేట్ పాఠశాలల్లో విద్య పేరుతో జరుగుతున్న నిలువు దోపిడీని అరికట్టాలని ఆందోళన చేస్తున్నారు. దీనిలో భాగంగా భీమవరం తిరుమల విద్యాసంస్థల్లో ఫీజులు, విద్య సామగ్రి, పాఠ్య పుస్తకాలు సైతం అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ ఆందోళన చేపట్టింది. దీనిపై యాజమాన్యాన్ని ఎస్ఎఫ్ఐ ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం చెప్పకపోవడంతో ఎస్ఎఫ్ఐ నేతలు నేలపై బైఠాయించి నినాదాలు చేశారు. విషయాన్ని విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదు. దీంతో ఎస్ఎఫ్ఐ నేతలు ఆందోళనను కొనసాగించారు. ఈ నేపథ్యంలో డివైఇఒ రమేష్ తిరుమల విద్యాసంస్థలకు చేరుకున్నారు. విషయంపై ఆరా తీశారు. ఎస్ఎఫ్ఐ నేతలు స్థానికంగా జరుగుతున్న దోపిడీని సాక్ష్యాలతో నిరూపించారు. దీంతో డివైఇఒ రమేష్ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్, విద్యా సామగ్రి ఉన్న గదికి తాళాలు వేసి సీజ్ చేశారు. మరో రెండు మూడు రోజుల్లో ప్రయివేటు పాఠశాలలకు చెందిన ప్రిన్సిపల్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ఎస్ఎఫ్ఐ నేతలు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.లక్ష్మణ్, బి.గణేష్ మాట్లాడుతూ భీమవరంలో కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యా శాఖ అధికారులు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. కలెక్టరేట్‌కు అతి సమీపంలో ఉన్న తిరుమల విద్యాసంస్థల్లో పుస్తకాలు అమ్ముతున్నారని నిరూపించినా అధికారులు సకాలంలో స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. నారాయణ, చైతన్య, భాష్యం, ఆదిత్య స్కూళ్లల్లో పుస్తకాలు, యూనిఫారాలు అక్రమంగా అమ్మకాలు సాగిస్తున్నారని విద్యాశాఖ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నేతలు గోవింద్, రోహిత్, సాయి, సాయికుమార్, ప్రమోద్, సింధు, జ్యోతి, రమాదేవి పాల్గొన్నారు.

కాలేజీ వద్దే బైఠాయించి నినాదాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

ప్రముఖ రైస్ మిల్లర్ నారాయణరావు మృతి
సిపిఎంతోపాటు వివిధ రాజకీయ పార్టీలు, ఆర్యవైశ్య సంఘం నేతల సంతాపం

ప్రజాశక్తి - పాలకోడేరు

శృంగవృక్షం గ్రామానికి చెందిన ప్రముఖ రైస్ మిల్లర్, సేవా తత్పరుడు కూర్మాల నారాయణరావు (77) ఆదివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల సిపిఎంతో పాటు వివిధ రాజకీయ పార్టీలు, గ్రామస్తులు, ఆర్యవైశ్య సంఘం నేతలు సంతాపం తెలిపి ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. భీమవరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా నారాయణరావు పనిచేశారు. రైస్ మిల్లర్స్‌కు, ప్రభుత్వానికి వారిధిగా పనిచేసి రైతులకు విశేష సేవలందజేశారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోళ్లు, సమయానికి డబ్బులు అందజేయడం, రైతులకు పెట్టుబడి సాయం అందించి చేదోడు వాదోడుగా ఉండేవారు. అలాగే శృంగవృక్షం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా, గౌరవాధ్యక్షులుగా, కార్యవర్గ సభ్యులుగా సుదీర్ఘకాలం పాటు పనిచేసి ఆర్యవైశ్యులకు, సంఘానికి విశేష సేవలందించారు. పాత పంచాయతీ కార్యాలయం సమీపాన ఉన్న ఆర్యవైశ్య సంఘం కళ్యాణ మండపం నిర్మాణంలో ఆయన కృషి అమోఘమన్నారు. నారాయణరావుకు భార్య వెంకటేశ్వరమ్మ, కుమారుడు గంగరాజు (రాజా) ఉన్నారు.


నారాయణరావు (ఫైల్‌ఫోటో)

మంచి మనిషిని కోల్పోవడం బాధాకరం
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం

తోటి వారిపట్ల సేవాగుణం కలిగిన మంచి మనిషి నారాయణ రావును కోల్పోవడం బాధాకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం అన్నారు. నారాయణరావు మృతి పట్ల బలరాం, సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి.గోపాలన్, జిల్లా నాయకులు కె.రాజా రామ్మోహన్‌రాయ్, మండల కార్యదర్శి శేషాపు ఆశ్రయ, నాయకులు పళ్లెం భీమన్న, కొటికలపూడి శ్రీను సంతాపం తెలిపారు. బలరాం మాట్లాడుతూ మానవతా వాది, మంచి మనిషి అని కొనియాడారు. నారాయణరావు రైస్ మిల్లర్స్ అభివృద్ధికి, రైతులకు అండగా నిలబడడంలో ఆయన తీరే వేరన్నారు. జిల్లా కార్యదర్శి గోపాలన్ మాట్లాడుతూ సమాజంలో నారాయణరావు వంటి వ్యక్తి ఉండడం అరుదు అన్నారు. సిపిఎం గ్రామ శాఖ సభ్యులు పళ్లెం భీమన్న మాట్లాడుతూ గతంలో నారాయణరావుకు కుటుంబానికి అట్టల ఫ్యాక్టరీ ఉండేదని, ఆ ఫ్యాక్టరీ యూనియన్ అధ్యక్షులుగా తాను పనిచేశానని తెలిపారు. ఆ సమయంలో నారాయణరావు కార్మికులకు అండగా ఉండేవారికి తెలిపారు. కార్మికులకు ఏ అవసరం వచ్చినా తానున్నానంటూ ముందుండేవారిని తెలిపారు. నిరంతరం కార్మికులకు తోడుగా ఉండే వారిని, అటువంటి మహావ్యక్తిని కోల్పోవడం బాధాకరమని తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం సంతాపం

నారాయణరావు మృతికి శృంగవృక్షం గ్రామ ఆర్యవైశ్య సంఘం సంతాపం తెలిపింది. సంఘం అధ్యక్షులు గ్రంధి రాజా, ప్రధాన కార్యదర్శి సోము రామకృష్ణ, కోశాధికారి అత్యం వాసు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుల్లిపల్లి సత్యనారాయణ నారాయణరావు కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. వారు మాట్లాడుతూ భీమవరం రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి రైస్ మిల్లింగ్ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేశారన్నారు.

జ్వరం వస్తే రక్త పరీక్షలు చేయించుకోవాలి : వైద్యులు

గణపవరం : గ్రామాల్లో ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే రక్తపరీక్షలు చేయించుకోవాలని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు పి.కిరణ్మయి, కె.ఓంకార్ నాథ్ అన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక వైద్యసిబ్బంది మలేరియాపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ రక్త పరీక్షలు చేయించుకోవటం వల్ల మలేరియా ఉన్నది లేనిది తెలుసుకోవచ్చున్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కమ్యూనిటీ హెల్త్ అధికారి జాలాది విల్సన్ బాబు, పి.హెచ్.ఎన్ సి హెచ్.వి.సత్యవతి, ఎంపిహెచ్ఎస్ఎం.బాల మురళీకృష్ణ, హెచ్.వి.పద్మజ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. ఈనెల 30వ తేదీ వరకు గ్రామాల్లో మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు సచివాలయ పరిధిలో జరుగుతాయని డాక్టర్ కిరణ్మయి చెప్పారు.

పర్యావరణాన్ని కాపాడాలి : హెచ్ఎం

ఆకివీడు : ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిఏసిఎస్ మండల అధ్యక్షులు జుజ్జమూరు ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ఎస్ఎన్.నారాయణ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన పట్టణంలో పర్యావరణ కాలుష్యంపై ప్రచారం నిర్వహించారు. పర్యావరణం కాపాడడంలో ప్రధాన భాగమైన ప్లాస్టిక్ వాడకం నిషేధించాలన్నారు. కూరగాయలు, దుకాణాలు, ఫ్యాన్సీ దుకాణాల వద్ద ఆయన ప్లాస్టిక్ కొనవద్దని సూచించారు. ఆ స్థానంలో గుడ్డ సంచులు వాడాలని చెప్పారు. ప్లాస్టిక్, క్యారీ బ్యాగ్ వినియోగం, పరిశుభ్రత, ఇతర ప్రాణాలకి కలిగించే వస్తువుల వినియోగాల వల్ల మనిషికి కలిగే హాని విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పిహెచ్సికి ఎసి, పరుపులు బహూకరణ

గణపవరం : పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాష్ట్ర బిజెపి నాయకులు ఇందుకూరి అశోకచక్రవర్తి చొరవతో కేశవరం గ్రామానికి చెందిన వేగేశ్న రమేష్ వర్మ ఆర్థిక సహకారంతో డాక్టర్ రూమ్కి, ప్రసూతి విభాగం గదులకు రెండు ఎసిలు, అలాగే జనరల్ వార్డులో మంచాలపైకి పరుపులు బహూకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.ప్రియాంక మాట్లాడుతూ తమ ఆసుపత్రి అభివృద్ధికి కృషిచేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, టిడిపి నాయకులు ఇందుకూరి రామకృష్ణంరాజు, కొయ్యల వెంకట సుబ్బారావు, జనసేన నాయకులు కొలనువాడ శ్రీనివాస్ రాజు, నీటిసంఘం అధ్యక్షులు రంగరాజు, బి.కోటేశ్వరరావు, కొత్తపల్లి గోపాలకృష్ణంరాజు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్లో 37 ఫిర్యాదుల స్వీకరణ

నరసాపురం : పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను నరసాపురం ఆర్డిఒ దాసిరాజు ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 33 ఫిర్యాదులు అర్జీదారుల నుంచి స్వీకరించడం జరిగిందని ఆర్డిఒ తెలిపారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి 33 వ వార్డు నుంచి ఇంటి స్థలం కోసం దరఖాస్తు స్వీకరించినట్లు మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఇంజనీర్ వై.వి.రమణ, అసిస్టెంట్ కమిషనర్ డి.రవి కుమార్, ఎసిపి జి.సీతారాం పాల్గొన్నారు.

మొగల్తూరు : మొగల్తూరులోని రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం వినతులు అందాయని తహశీల్దార్ కె.రాజకిషోర్ తెలిపారు. ఎంఇఒ యు.శ్యామ్యూల్ జాన్, ఇఒపిఆర్డి మేడిది నవీన్ కిరణ్, ఎంపిడిఒ కార్యాలయ సూపరిటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పడాల గ్రామాన్ని పంచాయతీగానే కొనసాగించాలి : వ్యకాస

తాడేపల్లిగూడెం : పడాల గ్రామాన్ని గ్రామపంచాయతీగానే కొనసాగించాలని, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని వ్యవసాయ కూలీలు ఉపాధి పని ప్రదేశంలో నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు సోమవారం పడాల గ్రామ ఉపాధి పని ప్రదేశంలో పర్యటించి ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మా గ్రామ పంచాయతీని మున్సిపాలిటీలో కలపడం వల్ల రెండు మూడు సంవత్సరాల పనులు లేక తీవ్రమైన ఇబ్బందుల పడ్డామని, కాబట్టి మా గ్రామాన్ని గ్రామపంచాయతీగానే కొనసాగించాలని, మాకు ఉపాధి పనులు కల్పించాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో కె.ప్రశాంతి, పి.శ్రవత, ఈది చంద్రావు, కీర్తి ప్రదీప్, ఈది కొండలరావు, చిప్పర్ల నాగేశ్వరావు, బొట్ట దానయ్య పాల్గొన్నారు.

భారతీయ వారసత్వ సంపద యోగా : కలెక్టర్

భీమవరం : భారతీయ వారసత్వ సంపద యోగా అని, దీని ద్వారానే మానసిక వికాసం, ఆరోగ్య జీవన విధానం సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతివనం వద్ద యోగా కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్జాతీయ క్రీడాకారిణి, యోగా మాస్టర్ ఎరిడా బి.శిరీష యోగా విశిష్టతను వివరిస్తూ చెప్పిన యోగాసనాలు అభ్యసనం చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్పి అద్నాన్ నయీం అస్మి, జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఒ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డిఒ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

వీరవాసరం : రోజువారి పనిలో యోగాను ఒక వ్యాపకం చేసుకోవాలని తహశీల్దార్ ఎం.వి.రామాంజనేయులు అన్నారు. యోగాంధ్రలో భాగంగా సోమవారం యోగాపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ కిరణ్కుమార్, ఎంపిపి వీరవల్లి చంద్రశేఖర్, సర్పంచి చికిలే మంగతాయారు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు ఐక్యంగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : యోగా మహోత్సవంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఏడు గంటలకు యోగాంధ్ర ర్యాలీ పురపాలక సంఘ కార్యాలయం వద్ద నుంచి బయలుదేరి ఎన్టిఆర్ జంక్షన్ మీదుగా పోలీస్ ఐలాండ్ వరకు నిర్వహించారు. పోలీస్ ఐలాండ్ వద్ద మానవహారం నిర్వహించి కమిషనర్ మాట్లాడారు.

మొగల్తూరు : యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొగల్తూరులోని శ్రీనివాస రంగరాజు జెడ్పి ఉన్నత పాఠశాలలో సోమవారం యోగా కార్యక్రమం శిక్షకులు రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆకివీడు : ఎంపిడిఒ కార్యాలయం నుంచి ప్రభుత్వ సిబ్బంది, అధికారులు, తహశీల్దార్ తదితరులు యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ సుహాసిని, ఎఒ ఎంఇఒ ప్రియాంక, మండల పశువైద్యాధికారి డాక్టర్ భార్గవి పాల్గొన్నారు.

నరసాపురం: పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుంచి శివాలయం సెంటర్ గాంధీ విగ్రహం వరకు యోగా అవగాహన, ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య మాట్లాడారు. యోగ గురువులు విఎస్ పిక్.శాస్త్రి, మెడికల్ ఆఫీసర్ ఎస్.గంగా రావు పాల్గొన్నారు.

ఉండి: ప్రతిరోజు యోగా చేయడం వల్ల పూర్తి ఆరోగ్యంగా ఉంటారని పెదపుల్లేరు గ్రామ టిడిపి అధ్యక్షులు నడింపల్లి సత్యనారాయణ రాజు అన్నారు. పెదపుల్లేరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి శివాజీ ఆధ్వర్యంలో యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఉప సర్పంచి కనుమూరి జానకిరామరాజు, నాయకులు కరణం వెంకటేశ్వరరాజు, గోపాలకృష్ణంరాజు పాల్గొన్నారు.

10న విజ్జేశ్వరం కాల్వకు నీరు విడుదల

పెనుమంట్ర : ముందుగా ప్రకటించిన ప్రకారం విజ్జేశ్వరం–నరసాపురం కెనాల్కు ఈనెల 10 మంగళవారం అక్కడి అధికారులు నీరు విడుదల చేస్తారని మార్టేరు ఇరిగేషన్ ఎఇ గుబ్బల జయ శంకర్ సోమవారం ఇక్కడ తెలిపారు. విజ్జేశ్వరం నుండి నరసాపురం వరకు కాల్వకు ఆనుకొని ఉన్న వంతెనలు, కల్వర్టులు, కాల్వ రేవులలో మరమ్మత్తు, నిర్మాణం పనులు జరుగుతున్నందున నీరు ఎగువ నుంచి దిగువకు ప్రవహించడానికి సమయం పడుతుందని ఆయన పేర్కొన్నారు.

వైభవంగా బండి ముత్యాలమ్మ జాతర

మొగల్తూరు : మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసియున్న బండి ముత్యాలమ్మవారి జాతర మహోత్సవాన్ని సోమవారం సాయంత్రం వైభవంగా నిర్వహించనున్నారు. ప్రతి మూడేళ్లకు ఒక్కసారి నిర్వహించడం ఆనవాయితీ. దీనిలో భాగంగా సుమారు నెల రోజుల కిందట జాతరకు అంకురార్పన చేశారు.

భారీ బందోబస్తు : అమ్మవారి జాతరలో దేవాదాయ శాఖతోపాటు పంచాయతీరాజ్, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక తదితర శాఖల అధికారయంత్రాంగం సేవలు అందించనుంది. అమ్మవారి జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 156/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...Petitioner/ D.Hr
AND
K.Naga Raju and Others
...Respondents/ Opponents

Opp-4. Katta Jai Sai Akhil, S/o. Srinivasu, Hindu, Male, a/a. 27 years, D.No. 16-40-4, NGO Colony, Tanuku, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్ట్రరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 84/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...Petitioner/ D.Hr
AND
Siramsetti Satish and Others
...Respondents/ Opponents

Opp-4. Neatala Gopal Rao, S/o. Venkata Rao, Hindu, Male, a/a. 45 years, H.No. 2-54, Netala vari Street, Darsiparru (R), W.G.Dist., O/o. Village Revenue Officer (VRO), Jangareddygudem, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్ట్రరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 64/2020

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...Petitioner/ D.Hr
AND
B.Anuradha and Others
...Respondents/ Opponents

Opp-3. B.Sindhush, S/o. Naveen, Hindu, Male, a/a. 28 years, D.No. 1-115, Ramalayam Street, Mysanna Gudem, Jangareddygudem Mandal, Jangareddygudem, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP3 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్ట్రరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

Karur Vysya Bank
Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
డోర్ నెం. 22-15-21, M.R.O. ఆఫీస్ ఎదురుగా, భీమవరం-1 ఫోన్ : 233652

బంగారు ఆభరణములు బహిరంగ వేలము ప్రకటన
ఈ దిగువ తెలిపన నగలను బ్యాంకువారు బహిరంగ వేలం ద్వారా వేలం వేయ నిర్ణయించినారు. కావున తెలియజేయడమైనది.
వేలం జరుగు తేది : 18-06-2025, సాయంత్రం 4:00 గం.కు

వ నెం.	అకౌంట్ నెం.	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	బంగారం బరువు గ్రా॥లలో
1.	1431948000003400	A. రమేష్ C/o. ఖాదర్ ఎక్స్‌పోర్ట్ ప్రై. లిమిటెడ్ పాలకోడేరు మండలం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534 201	7.30

ముఖ్య నియమ నిబంధనలు : 1. పైన తెలిపిన ఋణ గ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసులకు (అవి అందినను లేక ఏ కారణం చైతనైనను తిరిగివచ్చినను) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినదిగా. 2. ఒక వేళ ఋణ గ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3. వేలం నందు పాల్గొనదలచినవారు రూ. 10,000/- ధరావత్తు ది. 18-06-2025 మధ్యాహ్నం గం.2:00 గంటల లోగా బ్యాంకు నందు జమచేసి రిజిష్టర్ చేసికొనవలయును. ధరావత్తు చెల్లించిన వక్తిని మాత్రమే ఆక్షను హాలులోకి అనుమతించబడును. 4. విజయవంతమైన ఆపాటదారుడు వేలం తేది సాయంత్రం 4:00 గం.లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. 5. నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకొనవలెను. అందుకు బ్యాంకు బాధ్యత వహించజాలదు. 6. ఏ విధమైన ముందస్తు ప్రకటన లేకుండగానే వేలమును పాక్షికంగా గాని, పూర్తిగా గాని రద్దుచేయు అధికారం బ్యాంకుకు కలదు. 7. పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా రుజువులను ప్రాథమికంగా దాఖలు చేయుట తప్పనిసరి. 8. ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు బ్రాంచి నందు సంప్రదించగలరు.

భీమవరం తేది : 9-06-2025 సం/- బ్రాంచ్ మేనేజర్

ఆరుగురికి 'ప్రతిభ' పురస్కారాలు

పెనుమంట్ర : ప్రభుత్వం తరుపున భీమవరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్, డిఇఒ చేతుల మీదుగా మండలం నుంచి ఐదుగురు టెన్త్ మెరిట్ విద్యార్థినులు ప్రతిభ పురస్కారాలు అందుకున్నారని ఎంఇఒలు వై.లక్ష్మీ నారాయణ, యు.నాగేశ్వరరావు ఇక్కడ తెలిపారు. ఈమేరకు మార్టేరు వివేకానంద ఇంగ్లీష్ స్కూల్ నుంచి చెల్లబోయిన ప్రణీత 589, కొవ్వూరి సింధు భవిత 582, వెలగలేరు(మార్టేరు)లోని శ్రీసంఘమిత్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుంచి చిర్ల శ్రీజనని 579, దొంగ భార్గవి 579, జుత్తిగలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి కండెల్లి జ్యోత్స్న 578 మార్కులతో ఈ పురస్కారం పొందారని వారు అన్నారు. వీరికి ఒక్కొక్కరికి రూ.20 వేల చెక్కు, మెమెంటో, ప్రశంసా పత్రాలను అధికారులు అందజేశారని వారు పేర్కొన్నారు. మండలం నుంచి ప్రభుత్వ ప్రతిభ పురస్కారాలు అందుకున్న ఈ ఐదుగురు విద్యార్థినులకు మండలంలోని పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

గణపవరం : గణపవరం చాణక్య జూనియర్ కాలేజీ విద్యార్థి మద్దా ప్రణవి ప్రియదర్శినికి భీమవరం కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రతిభ అవార్డు అందుకున్నట్లు కాలేజీ మేనేజ్‌మెంట్ అధ్యక్షులు ముత్యాల వెంకట సత్యనారాయణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎండి సాదత్ ఉస్సేన్ తెలిపారు. ప్రియదర్శిని తమ కాలేజీలో ఇంటర్మీడియట్ చదుతున్నట్లు తెలిపారు. ప్రియదర్శినికి ప్రతిభ అవార్డుతోపాటు రూ.20 వేల ప్రైజ్ మని అందుకున్నట్లు చెప్పారు. తమ కాలేజీ విద్యార్థికి అవార్డు రావటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కాలేజీ ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాస్ రావు ప్రియదర్శినికి అభినందనలు తెలిపారు.

ఎంఆర్కె విద్యార్థికి అభినందన

వీరవాసరం: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్ ద్వారా ఉపకార వేతనానికి ఎంపికైన వీరవాసరం ఎంఆర్‌కెజెడ్‌పి హైస్కూల్ విద్యార్థి బలే జయశాలిరాజును హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జుత్తిగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదవాలనే వారికి ఈ మెరిట్ స్కాలర్‌షిప్ ఒక వరమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన కార్పొరేట్ స్కూల్‌కు తీసిపోని విధంగా ఉంటుందన్నారు. అర్హత గల ఉపాధ్యాయులు ఒక్క ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటారన్నారు. అనంతరం విద్యార్థిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో శనివారపు ప్రసాద్, వై.వెంకటేశ్వారావు, అడ్డాల కృష్ణ, పద్మజరాణి, పార్వతి, రామలక్ష్మీ, పంపన సాయిబాబు, మన్నె వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం

పెనుమంట్ర : ప్రజల అవసరాలను తీర్చేందుకు ఆధార్ సెంటర్‌ల పాత్ర ప్రముఖమైనదని మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అన్నారు. మండలంలోని మల్లిపూడిలో ఆయన ఆధార్ సేవల కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. తహశీల్దార్ వై.రవికుమార్, ఎంపిడిఒ పాల్గొన్నారు.

టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ మండలం, **నడిపూడి** గ్రామంలో వేంచేసియున్న **శ్రీ కేశవస్వామి వారి దేవస్థానము** యొక్క హక్కుభుక్తములలో ఉండియున్న దిగువ గ్రామం తాలుకు దిగువ నుదహరించిన భూమినందు **GOMs.379** రెవెన్యూ (ఎండోమెంట్స్) డిపార్టుమెంటు ది.**11.03.2003** మరియు రెవెన్యూ **GOMs.866** (ఎండోమెంట్స్) డిపార్టుమెంట్ తేది **08.08.2003** అనుసరించి ది.**01.07.2025** నుండి ది.**30.06.2028 సం॥రం అగు 3 సం॥రాల కాలము పచ్చగడ్డి కోసుకొను హక్కును యిచ్చుటకు ది.21.06.2025 శనివారం** ఉదయం గం॥**11.00ల కు** సదరు దేవాలయ ఆవరణలో ఇన్‌స్పెక్టర్, దేవదాయ ధర్మాదాయ శాఖ భీమవరం వారి సమక్షమున సదరు దేవస్థానం సింగిల్ ట్రస్టీ వారిచే టెండర్–కమ్ బహిరంగ వేలం నిర్వహించబడును,కావున పాటదారులు యావన్మంది పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

వ. నెం.	భూమిఉన్న గ్రామం	రీ.సర్వే నెం.	పరిమితి యం. సెం	చెల్లించవలసిన ధరావత్తు రూ.
1.	నడిపూడి (పచ్చగడ్డికోసుకొనుటకు)	1/1బి 6/1	2.67	3,000/-

పాటషరతులు: దేవస్థానం కార్యాలయము పనిచేయు వేళలలో ట్రస్టీ వారిని అడిగి తెలుసు కొనవచ్చును

గ్రామం : నడిపూడి
తేది :06.06.2025
ఖండవల్లి రామగోపాల భాస్కరాచార్యులు
అర్చక (కం) సింగిల్ ట్రస్టీ

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వీకర్స్ కాలనీ, తాడేపల్లిగూడెం గ్రామానికి చెందిన కోయ శేషగిరి, తండ్రి: వెంకట సత్యనారాయణ అను నేను నా యొక్క పాస్‌పోర్ట్ పడిపోయింది. ఇంటి దగ్గర నుండి జిరాక్స్ సెంటరుకు వెళ్తుండగా మార్గమధ్యంలో నా యొక్క **H2474104 నెంబర్ గల పాస్‌పోర్ట్** పడిపోయింది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

కోయ శేషగిరి
డోర్ నెం: 4-86-6(2),
అమ్మనాగారి వీధి,
కొమ్మారెడ్డినగర్
తాడేపల్లిగూడెం - 534101
సెల్ నెం: 91770 89132

పేరు మార్పు ప్రకటన

నేను **షేక్ ఫరహా (పాతపేరు)**, షేక్ సులేమాన్ కుమార్తె, డోర్ నెం. 7-76, కోస్టల్ హైవే సిటీ, గూడివాడ రోడ్, పేయ్యేరు, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 521325 నివాసి, నా పేరును అలియా **మహీరా (కొత్తపేరు)** గా మార్చుకున్నాను. ఇకపై నా పేరు **అలియా మహీరా** D/o షేక్ సులేమాన్ **(కొత్త పేరు)** గా పేర్కొనబడుతుంది.

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, పెనుమంట్ర మండలం, పెనుమంట్ర గ్రామం, రాజులవీధి, గరువుకు చెందిన చంపాటి దుర్గా వర ప్రసాద్ తండ్రి : శ్రీనివాస రాజు అను నేను నా యొక్క పాస్‌పోర్ట్ పడిపోయింది. అద్దె ఇంటి నుండి సొంత ఇంటికి మారినపుడు మార్గమధ్యంలో నా యొక్క **పాస్‌పోర్ట్ నెంబర్ : S1584252** గల పాస్‌పోర్ట్ పడిపోయింది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ తెలియజేయగలరు.

చంపాటి దుర్గా వర ప్రసాద్
తండ్రి: శ్రీనివాసరాజు
రాజుల వీధి, గరువు,
పెనుమంట్ర, పెనుమంట్ర మండలం
ప॥గో॥జిల్లా, పిన్ - 534124
సెల్ నెం: 98493 63451

చామన ఉషశ్రీ | పిప్పళ్ల ముకేష్ | మోకా బబ్లు | రావి వినయ్ లక్ష్మి

ఇఎపి సెట్‌లో 'శ్రీసూర్య' విద్యార్థుల ప్రభంజనం

నరసాపురం : పట్టణానికి చెందిన శ్రీసూర్య కళాశాల విద్యార్థులు ఆదివారం విడుదలైన ఇఎపి సెట్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. గతంలో ఎన్నడు లేని విధంగా విజయభేరి మోగించిన విద్యాసంస్థగా శ్రీసూర్య జూనియర్ కాలేజీ రికార్డును కైవసం చేసుకుంది. నరసాపురం పట్టణంలోనే ప్రప్రథమంగా రికార్డు స్థాయిలో ఇంత మంది విద్యార్థులు ర్యాంకులను సొంతం చేసుకోవడం వల్ల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి. విద్యార్థులను పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు అభినందించారు. సిహెచ్.ఉషశ్రీ 3411వ ర్యాంకు, పి.ముఖేష్ 6241వ ర్యాంకు, ఎం.బబ్లూ 10,851 ర్యాంకు, పోతాబత్తుల మానస తులసి 12,190 ర్యాంకు, పి.భానుప్రసాద్ 12982 ర్యాంకు, ఎ.త్రినాథ్ 13,192వ ర్యాంకు, బి.సంజన భార్గవి 15,496 ర్యాంకు, పి.ధనశ్రీ 16,560 ర్యాంకు, ఎన్.సాయి గణేష్ 16,900, పి.యేసమ్మ 17,623 ర్యాంకు, జి.విశాలాక్షి 18224 ర్యాంకు, ఎ.రోషిణి 20,953 ర్యాంకు, కె.సంధ్య 21,000 ర్యాంకు, పి.రవి 21,450 ర్యాంకు సాధించారు. బైపిసి విభాగంలో వి.కుసుమ వల్లి 2,587 ర్యాంకుతో పాటు కె.శ్రావణి దేవి, కె.కవిత, పి.లాస్యశ్రీ గీత ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈ ర్యాంకులతో పాటు మరెన్నో సీటు గ్యారెంటీ ర్యాంకులను శ్రీసూర్య విద్యాసంస్థల విద్యార్థులు సొంతం చేసుకున్నారు. అత్యుత్తమ ఫలితాలు, ర్యాంకులు సాధించిన విద్యార్థులను శ్రీసూర్య విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ అభినందించారు. 2025 సంవత్సర ఎపి ఇఎపి సెట్ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులను శ్రీసూర్య విద్యాసంస్థల విద్యార్థులు సాధించి అగ్రగామిగా నిలవడం తమకు ఎంతో గర్వకారణమన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బ్రహ్మాజీతో పాటు అధ్యాపకులు, డాక్టర్ ఎఆర్ఎస్.కుమార్, బి.రామచంద్ర రెడ్డి, డాక్టర్ ఫాజల్, డాక్టర్ కె.జానకీరామ్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ యు.లక్ష్మీ కాంత్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి.పుల్లారావు, డిగ్రీ అకడమిక్ ప్రిన్సిపల్ టి.కృష్ణ గుప్తా, సిహెచ్.కరుణ కుమార్, కె.వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, పిఎల్.వెంకటేష్, జాస్తి సుబ్బారావు అభినందనలు తెలియజేశారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను విప్, ఎంఎల్ఎ నాయకర్ అభినందించారు. అధ్యాపకులు డాక్టర్ ఎఆర్ఎస్.కుమార్, బి.రామచంద్ర రెడ్డి, డాక్టర్ ఫాజల్, డాక్టర్ కె.జానకీరామ్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ యు.లక్ష్మీ కాంత్ ఉన్నారు.

ఆక్రమణలు తొలగించాలని వినతి

నరసాపురం: మండలంలోని రుస్తుంబాద మురుకు కాల్వలపై ఉన్న ఆక్రమణలు తొలగించాలని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మకు వైఎస్ పాలెం మాజీ సర్పంచి కూనపరెడ్డి రంగారావు వినతిపత్రం అందించారు. సోమవారం భీమవరంలో కేంద్రమంత్రిని కలిసి సమస్యను వివరించారు. ఆక్రమణలు తొలగించి పూడిక పనులు చేపట్టాలని విన్నవించారు.

వేతన బకాయిలు చెల్లించండి : సిఐటియు

పెనుగొండ : గ్రామ పంచాయతీలలో పనిచేసే పారిశుధ్య కార్మికులు, ఉద్యోగుల వేతనాలు ఇచ్చే విషయంలో పంచాయతీలకు ఆదాయం లేదని చెప్పడం సరికాదని జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు అన్నారు. ఈమేరకు సోమవారం సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని నడిపూడి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలల చొప్పున ఉన్న వేతన బకాయిలు చెల్లించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశామన్నారు. మండల కార్యదర్శి షేక్ పా దుషా, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు : ఎంఎల్ఎ

ఆచంట : విజన్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేసి వారి అవసరాలను గుర్తించి ప్రభుత్వ భవిష్యత్తు ప్రణాళికలు ప్రభుత్వం రూపొందించనుందని ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌ను ఆయన ఎంపిడిఒ కార్యాలయంలో ప్రారంభించారు.

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 39/2021

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...Petitioner/ D.Hr
AND
D.Gowthami and Others
...Respondents/ Opponents

Opp-1. Dangeti Gowthami, W/o. Satyanarayana, Hindu, Female, a/a. 31 years, R/o. D.No. 6-164, Gopalapuram, W.G.Dist.,

Opp-2. Dangeti Satyanarayana, S/o. Manikyalarao, Hindu, Male, a/a. 40 years, R/o. D.No. 6-164, Gopalapuram, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1 & OP2 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ **తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 157/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...Petitioner/ D.Hr
AND
Katta Bhanu Anusha and Others
...Respondents/ Opponents

Opp-1. Katta Bhanu Anusha, D/o. Srinivasu, Hindu, Male, a/a. 26 years, D.No. 16-40-4, NGO Colony, Tanuku, W.G.Dist.,

Opp-2. Katta Jai Sai Akhil, S/o. Srinivasu, Hindu, Male, a/a. 27 years, D.No. 16-40-4, NGO Colony, Tanuku, W.G.Dist., O/o. State Bank of India, HRMS Department

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1 & OP2 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ **తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 158/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...Petitioner/ D.Hr
AND
V.Kamala Kumari and Others
...Respondents/ Opponents

Opp-1. V.Kamala Kumari, W/o. Venkata Ramana, Hindu, Male, a/a. 67 years, Kanaka Durga Poultry, Y-Junction, Narasannapalem, Jangareddygudem, W.G.Dist.,

Opp-2. Ch.R.K.Prasad, S/o. Subbanna, Hindu, Female, a/a. 68 years, Near Govt. Hospital, Dora Mamidi, Buttaigudem Mandalam, W.G.Dist.,

Opp-3. B.Venkateswarlu, S/o. Chalamayya, Hindu, Male, a/a. 53 years, Near Bustand, Buttaigudem, W.G.Dist., O/o. School Asst., MPUP School, Muppinavari Gudem, Buttaigudem (M), W.G.Dist.,

Opp-4. K.Venkateswara Rao, S/o. Satyam, Hindu, Male, a/a. 55 years, H.No. 26-188, Kamala Kumari Street, Jangareddygudem, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1 to OP4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ **తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 55/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...Petitioner/ D.Hr
AND
Immidisetty Adithya and Others
...Respondents/ Opponents

Opp-1. Immidisetty Adhithya, S/o. Apparao, Hindu, Male, a/a. 24 years, D.No. 29-29-10, Lakshmi Varapupeta, Near Old Anjaneya Temple, Rajahmundry, E.G.Dist.,

Opp-2. Kunja Somaraju, S/o. Ramudu, Hindu, Male, a/a. 40 years, D.No. 0-0, Buttaigudem, Kovvada, Rajanagaram, W.G.Dist., O/o. Tribal Welfare Department (PET), EMY ID 0153444

Opp-3. Kaki Posiyya, S/o. Arjunudu, Hindu, Male, a/a. 51 years, D.No. 3-27, Tallavaram, Kondrukota, W.G.Dist., O/o. LFL HM MPP School, Errababu, Kukuturu Mandal.

Opp-4. Chittipothula Sai Ram, S/o. Nageswara Rao, Hindu, Male, a/a. 45 years, D.No. 2-37, SC Peta, Buttayi gudem Mandal, Behind GCC, Doramamidi, W.G.Dist., O/o. EMP (S.H.T)

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1 to OP4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ **తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 85/2021

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Eluru, (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Eluru)
...Petitioner/ D.Hr
AND
K.V.S.L.Narasamamba and Others
...Respondents/ Opponents

Opp-1. Kompella Venkata Satya Lakshmi Narasamamba, W/o. K.V.S.Ravi Kumar, Hindu, Female, a/a 40 years, R/o. D.No. 6-2-142, Opp: Surya College, Jangareddygudem, W.G.Dist.,

Opp-4. Tuttagunta Sri Brahmananda Balaji, S/o. Satyanarayana Murthy, Hindu, Male, a/a 41 years, R/o. D.No. 16-307, Vinayaka Temple Street, Rajula Colony, Jangareddygudem, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1 & OP4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-06-2025వ **తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 66/2024

Between:-
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer.
Tadepalligudem.
...Disputant
And
Mutyam Sunil Kumar & Others
...Opponents

Notice to Opponent No. 3
Vasabathula Lalitha, D/o. Venkata Charyulu(Late), R/o. D. No. 4-92-22, 2nd ward, Gayatri Nagar, Tadepalligudem, West Godavari District.
(Opponent No.3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 24-06-2025 for your appearance. So you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on **24-06-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 24-06-2025
N.V. Satyanarayana,
Advocate
Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 68/2024

Between:-
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Legal Officer,Eluru.
...Disputant
And
Koram Ramya & Others
...Opponents

Notice to Opponents 1,2 & 5
1. Koram Ramya, W/o. Palle Kiran Kumar, R/o. D. No. 18-185, Opp. RCM School, Kothapeta, Nuzvid, Eluru District.
(Opponent No. 1)
2. Tadanki Mary Prakash, W/o. Koram Sobhanadri Appa Rao, R/o. D. No. 18-185/1, Opp. RCM School, Kotha peta, Nuzvid, Eluru District.
(Opponent No. 2)
3. Koram Sobhanadri Appa Rao, S/o. Ramulu, R/o. D. No. 18-243, Kothapeta, Nuzvid, Eluru District
(Opponent No. 5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 24-06-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on 24-06-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 24-06-2025
N.V. Satyanarayana,
Advocate
Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: ELURU
A.A.C.F. No. 38/2021

Between:-
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Represented by its Foreman.
Tadepalligudem.
...Disputant
And
Penumaka Manga Rani & Others
...Opponents

Notice to Opponents 3 to 5
1. Penumaka Ravi Kumar, S/o. Aseervadam, R/o. D. No. 14-41-1/1, Busirivari Street, Opp. Kondayya Cheruvu, Tadepalligudem, West Godavari District.
(Opponent No.3)
2. Medidi Sundara Syamala Rani, W/o. Samuel, R/o. D. No. 4-133, Kothapeta, Prathipadu, Pentapadu Mandal, West Godavari District..
(Opponent No. 4)
3. Penumaka Narasa Raju, S/o. Ananda Rao, R/o. Plot No. 35, L.K. Towers, Roy Nagar, Gannavaram, Krishna District.
(Opponent No. 5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 24-06-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru on 24-06- 2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits)
Hearing Date: 24-06-2025
N.V. Satyanarayana,
Advocate
Eluru